18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 22 ఫిబ్రవరి 2025 | పేజీలు 11

## శ్రీకాళహస్తీశ్వరునికి శ్రీశైలం దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి అమ్మవార్లకు శ్రీశైలం దేవస్థానం అధికారులు శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపి రెడ్డి, డిప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపరింటెండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగ భూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సుదర్శన్, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరురా బ్రాందీ అమ్మకాలు

**వీధిన పడుతున్న కుటుంబాలు... ప్రభుత్వ నిబంధనలకు తూట్లు**
**ధనార్జనే ధ్యేయంగా ఎంచుకున్న వ్యాపారస్తులు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అబ్కారీ శాఖ**
**సివిల్ పోలీసులకు ఉన్న శ్రద్ధ అబ్కారీ శాఖకు లేదా ?**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో ఊరురా బ్రాందీ అమ్మకాలు ఊపొందుకున్నాయి. పల్లెలు పట్టణాలనేతేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం, (బెల్ట్) దుకాణాలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ధరలు పెంచి బహిరంగంగా విక్రయాలు చేపడుతున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. అయినా సంబంధిత అబ్కారీ శాఖ పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టుషాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను క్షేత్రస్థాయిలో అధికారులు తుంగలో తొక్కేస్తున్నారని సమాచారం. శ్రమను నమ్ముకుని రోజంతా కూలి పనులకు వెళ్లి కూలి డబ్బుతో ఇంటికి వెళ్లకుండా అందుబాటులో ఉన్న బెల్టు షాపులు దగ్గరకెళ్లి అధిక ధరలను వెచ్చించి మద్యం కొనుగోలు చేస్తున్నారు. సంపాదించిన డబ్బులు మద్యానికి వెచ్చించడంతో సంసారాలు చతికిలబడుతున్నాయని మహిళలు రోదించడం పలువురిని కలచి వేస్తున్నట్లు తెలియవచ్చింది. బెల్టు షాపుల మిగతా 2లో

## ఆహారభద్రత కార్యాలయంలో

# కలెక్షన్ కింగ్



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అవినీతి సిబ్బంది చేతివాటం కారణంగా ప్రభుత్వ ఖజానాకు అందవలసిన ఆదాయాలకు గండిపడుతోంది. ప్రభుత్వానికి చెందవలసిన ఆదాయాన్ని ఏ విధంగా కొల్లగొట్టాలో తెలుసుకొని అన్ని విధాల్లో ప్రభుత్వ ఖజానాకు తూట్లు పెడుతూ తమ అక్రమాదాయాన్ని దర్జాగా పెంచుకుంటున్నారు. ఏ శాఖలో చూసిన ఏదో ఒక రూపంలో అవినీతి సిబ్బంది అవినీతికి పాల్పడుతూనే ఉన్నారు. ఇందుకు ఉదాహరణగా ఆహార భద్రత కార్యాలయం కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు. ఆహార భద్రత శాఖ ప్రధాన ఉద్దేశం ప్రజలకు ఆహార రూపంలో విక్రయించే అన్ని రకాల వ్యాపారాల్లో ఎలాంటి కల్తీకి తావు లేకుండా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చూడవలసిన బాధ్యత కలిగిన శాఖ. ఈ శాఖ కాస్త నిర్లక్ష్యం వహించిన ఆ కారణంగా ఆహార ప్రియులు మిగతా 2లో

- **రోజువారి కూలీగా చేరి కోటి రూపాయలు పైగా ఆస్తుల సంపాదన**
- **ఉన్నతాధికారులంటే లెక్కలేదు**
- **అనధికార హోదా పేరుతో హోటల్, పలు దుకాణాల వద్ద కలెక్షన్ల వసూళ్లు**
- **అడిగింది ఇవ్వకుంటే నోటీసులు**
- **చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**
- **నకిలీ మీడియాతో కలిసి కలెక్షన్ కింగ్ దందా..?**



## ఎస్వీ మెడికల్ కళాశాలలో 9 మంది వైద్యులు తొలగింపు

**విధులకు గైర్హాజరు కావడంతో తొలగించిన వైనం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎం.వెంకట రావు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పీడియాట్రిక్, వి.సరస్వతి. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్, బి.కిరణ్ కుమార్. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్, కె. మధురిమ నాయుడు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్, పి.నలిని. అసిస్టెంట్ ప్రొఫెసర్ పీడియాట్రిక్, బి.చంద్రశేఖర్. అసిస్టెంట్ ప్రొఫెసర్ న్యూరాలజీ, కె.లావణ్య. అసిస్టెంట్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్, ఏ.కార్తీక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రేడియో డయాగ్నసిస్, ఈ.శ్రీకాంత్.అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్డియాలజీలను తొలగించారు. ఏపీలో 55 మంది ప్రభుత్వ డాక్టర్ల తొలగించారు. ఎలాంటి అనుమతులు, సెలవు లేకుండా ఏడాదికి పైగా వైద్యులు విధులకు గైర్హాజరవుతున్నట్లు ఫిర్యాదులు. లోకాయుక్త ఆదేశాలతో వైద్యులను రాష్ట్రప్రభుత్వం తొలగించింది.

## శ్రీపద్మావతి విశ్వవిద్యాలయంలో
# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం భాషా వైవిధ్యాన్ని గుర్తించడంతో పాటు భారతీయ జ్ఞాన పరంపరను ప్రోత్సహించడానికి మద్దతుగా నిలిచింది. పీఐబి, సిబిసిల ఆంధ్రప్రదేశ్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌధరి మాట్లాడుతూ, భారతదేశ భాషా వైవిధ్యం "భిన్నత్వంలో ఏకత్వం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకునేందుకు వేవ్స్ 2025 సమ్మిట్‌లో భాగంగా జరుగుతున్న క్రియేటివ్ ఛాలెంజెస్‌లో పాల్గొనాలని ఆయన సూచించారు. సామాజిక శాస్త్ర విభాగ డీన్ ప్రొఫెసర్ సి.వాణి మాట్లాడుతూ, విద్యార్థులు తమ మాతృభాషను పరిరక్షించేందుకు, సంస్కృతిని కాపాడేందుకు కథానికలు, రచనలు సృష్టించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాషా పీఠం, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కృత్రిమ మేధస్సుపై ప్రత్యక్ష మిగతా 2లో



**సింహ వాహనంపై కామాక్షి సమేత సోమస్కందమూర్తి**
8లో

## శ్రీపద్మావతి విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

కవితల పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల నుండి 150 మందికి పైగా విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంగ్, డ్రామా డివిజన్‌కు చెందిన కళాకారులు, తెలుగు భాషా సంపదను ప్రతిబింబించే గీతాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఏక పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా గౌరవనీయ అతిథులు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పారు. కార్యక్రమం చివర్లో పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రముఖ అతిథులను శాలువాలు, జ్ఞాపికలు మరియు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ వేడుక భాషా వైవిధ్యాన్ని, సంస్కృతి పరిరక్షణను బలంగా ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

## అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న నాయుడుపేట

### పట్టణ రూపురేఖలు మార్చేసిన కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే ముందుకెన్నోడు లేని విధంగా పారిశుధ్యం పరిశుభ్రత వ్యాపార లావాదేవీల్లో అత్యంత గణనీయమైన మార్పును పట్టణ ప్రజలే కాకుండా జిల్లా మొత్తం నాయుడుపేట వైపు చూస్తుంది. అయితే ఏ అభివృద్ధి జరగాలన్న కార్య దక్షకుడు సరైనోడు అయి ఉంటేనే అది సాధ్యమవుతుంది అటువంటి సరైన అధికారి నాయుడుపేటకు రావడం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్‌గా షేక్ పజూలుల్లా బాధ్యతలు స్వీకరించడంతో అప్పటినుండి పట్టణంలో ఖచ్చితమైన అభివృద్ధి మార్పు కనిపిస్తుందని పురపాలక ప్రజలు అంటున్నారు. కమిషనర్ షేక్ పజల్లుల ఒక లెజెండ్‌గా ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారానికి దారి చూపే ఒక దర్శనికుడుగా సిబ్బందికి ఒక మోడల్ అధికారిగా అందరిని మెప్పించే విధంగా తన పని చేసుకుంటూ అభివృద్ధిని ప్రపంచానికి చూపిస్తూ ముందుకు సాగుతున్నాడని పట్టణంలో ప్రతి నోటా వినిపిస్తుంది. ఇప్పటికే పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో కమిషనర్ షేక్ పజూలుల్ల సఫలీకృతులవడం మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుటకు డ్రైనేజీ రోడ్లు మొరుగుదొడ్ల నిర్మాణం పారుకుల అభివృద్ధి చేయడం రోడ్ల విస్తరణ వంటి కార్యక్రమాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం ఆయన పనితీరును తెలియజేస్తుంది. రానున్న రోజుల్లో నాయుడుపేట పట్టణం జిల్లాలోనే అత్యంత అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు కావడం తధ్యంగా కనిపిస్తుందని దానికి తోడు కమిషనర్ కృషి ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు బహిరంగంగానే తెలియజేస్తున్నారు.

## ఆస్తి తగాదాల్లో ముగ్గరికి తీవ్ర గాయాలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతగుంటూరు గ్రామంలో శుక్రవారం ఆస్తి తగాదాలు గొడవలలో కస్తూరి, గోపి, విజయప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## నిర్మాణంలోని ట్యాంకులు కూల్చిన వారిపై చర్యలేవీ?

### అధికారులపై మండి పడ్డా ఎంపీపీ, జడ్పీటీసీ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడు నెలల క్రితం బోడిపాటివారి పల్లె, బొమ్మయ్యగారి పల్లె గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి ట్యాంకులను జేసీబీతో కూల్చి వేశారని తెలిపారు. అయితే ట్యాంకులు కూల్చివేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశామని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్ వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను కొందరు ఆక్రమించుకొని నిర్మాణాలు చేస్తున్న ఎందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మోటు మల్లెల గ్రామపంచాయతీలోని పెండ్లి కణం గుడి వద్ద ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలలో లబ్ధిదారులు ఇల్లు నిర్మించు కోవాలంటే కొందరు ఇంటికి రూ.25 వేలు వసూలు చేశారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. దీనిపై లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి చెప్పారు. మండలంలో 81 మినీ గోకులం షెడ్లు, గడ్డి పంపకం యూనిట్లను ఆవులు లేని వారికి ఎలా ఇస్తారని పశు వైద్య సిబ్బందిని నిలదీశారు. షెడ్లు మంజూరు చేసిన జాబితా తమకు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనుల వివరాలను పూర్తిగా ఇవ్వాలని ఏపీవో బాలమురళిని కోరారు. గ్రామపంచాయతీ లలో తీర్మానాలు చేసి నిధులు మంజూరు చేస్తే తమకు తెలియకుండా పనులు చేస్తున్నారని సర్పంచులు జీవలత, నాగిరెడ్డి అధికారులపై మండిపడ్డారు. ఎంపీ నిధులతో వంకిరెడ్డిగారి పల్లె, పెద్దగొట్టిగల్లులో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లను మూసివేయడం భావ్యం కాదన్నారు. 14 మంది సంఘమిత్రలను అన్యాయంగా తొలగించాలని వారు కోర్టులో స్టే తెచ్చిన ఎందుకు పట్టించుకోలేదని ఏపీఎం హరినాథ్‌ను ప్రశ్నించారు. భూములను రైతుల పేరుతో ఆన్‌లైన్ చేశారని వారికి పట్టాదారు పాసుపుస్తకాలు, పట్టాలను ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామని తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈఓలు ఇందిరా, శ్రీనివాసులు, పీహెచ్ సీ వైద్యులు వినయ్, ట్రాన్స్కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, ఏవో సుధారాణి, ఎంపీటీసీలు సిరాజున్నిసా, రమణమ్మ, సర్పంచులు సుధారాణి, ప్రసాద్ నాయుడు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్యాలయంలో కలెక్షన్ కింగ్

(మొదటిపేజీ తరువాయి)

తమ ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఎదురవక తప్పదు అనడంలో సందేహము లేదు. అయితే ఈ శాఖలో ఓ కలెక్షన్ కింగ్ సుమారు 20 సంవత్సరాలకు పైగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ పలు రకాల అవినీతికి పాల్పడుతూ తన అక్రమార్జనతో సుమారు కోటి రూపాయలకు పైగా ఆదాయాన్ని అర్జించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న ఓ చిరుస్థాయి కాంట్రాక్ట్ ఉద్యోగి ఈ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉన్నత స్థాయి అధికారులను సైతం ఏమాత్రం ఖాతారు చేయకుండా తనకు తానే అధికారిలాగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం తన ద్విచక్ర వాహనం ద్వారా జిల్లా కేంద్రంలో కలియ తిరుగుతూ ఎక్కడపడితే అక్కడ కిరాణా దుకాణం నుండి బడా హెూటళ్లు, చిరు తిండ్ల వ్యాపారస్తుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. అతగాడు అడిగింది ఇవ్వకుంటే తనకు అండగా ఉండే కొంతమంది తమ శాఖ అధికారుల ద్వారా నోటీసులు ఇప్పించడం అవసరమైతే కేసులు నమోదు చేయించి వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసి మరి తనకు కావలసిన వసూళ్లను దర్జాగా వసూలు చేసుకుంటున్నాడని కూడా పలువురు వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు. అతగాడి ద్విచక్ర వాహనం దుకాణం ముందు ఆగితేనే దుకాణ నిర్వాహకులు పరుగెత్తికెళ్ళి అతనికి ఏదో ఒక రూపంలో ఆమ్యామ్యాలను సమర్పించుకోవాల్సిందేనని కొంతమంది బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇతగాడు ఈ శాఖలో చేరినప్పటి నుండి ఎంతోమంది ఉన్నత అధికారులను చూసిన వ్యక్తిగా కావడంతో వచ్చిన అధికారులు అందరూ కూడా ఇతని అవినీతి గురించి తెలిసిన ఏమి చేయలేని పరిస్థితిలో నిమ్మ కుండిపోతున్నారని ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి. అందుకు కూడా ఓ కారణాన్ని కొంత మంది చెప్పుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది ఇతగాడికి కొంతమంది నకిలీ మీడియా పేరుతో సహకరిస్తుండడంతో అసలు వారు మీడియానా కాదా అని కూడా తెలుసుకోకుండా ఏదో మీడియా అని అధికారులు కూడా ఇతగాడికి భయపడాల్సిన పరిస్థితి నెలకొంది అంటే ఇతగాడు ఈ శాఖలో ఎంత మేరకు నాటుకు పోయాడు అర్థమవుతుంది. ఇతని అరాచకాలను భరించలేని గతంలో పనిచేసిన ఇద్దరు ఉన్నతాధికారులు తమ ఉన్నత శాఖ అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్లు కలుస్తోంది. ఆ సమయంలో ఇతగాడు గత ప్రభుత్వ హయాంలో నగరానికి చెందిన ఓ వైసిపి నాయకుడి ద్వారా వారిని భయభ్రాంతులకు గురిచేసినట్లు కూడా తెలుస్తోంది. కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన రోజువారి కూలీగా చేరిన ఒకే శాఖలో సుమారు 20 సంవత్సరాలు పనిచేసే అవకాశం లేకపోయినా ఈ శాఖలో ఇలా జరగడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది. ఏ ఎండకు ఆ గొడుగు ఈ కలెక్షన్ కింగ్ ఏ ప్రభుత్వం మారిన తన కలెక్షన్ వసూళ్లు మాత్రం మానుకోవడం లేదని కూడా తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో వీధి వ్యాపారస్తులు ఇతగాడిని చూస్తేనే భయభ్రాంతులకు గురి అయ్యి తమ దుకాణాన్ని మూసివేసి పరిగెత్తే పరిస్థితి నెలకొన్నట్లు కొంతమంది ఫుట్పాత్ వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా తోపుడు బండ్ల ద్వారా విక్రయించే ఆహార పదార్థాల వ్యాపారస్తుల నుండి రోజువారి వసూళ్లను కూడా ఫైనాన్స్ వ్యాపారస్తుడిలా కలెక్షన్లు తీసుకుంటున్నాడని కొంతమంది ఆరోపిస్తున్నారు. ఇతగాడి గురించి మరో సంచికలో నేటి దినపత్రిక సూర్య పాఠకులకు తెలియజేయనున్నాము.

## ఊరురా బ్రాందీ అమ్మకాలు



(మొదటిపేజీ తరువాయి)

కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. మద్యానికి బానిసై అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో మరి కొంతమంది ఉన్నారు . గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతుంటే నిరోధించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు మెండుగా ఉన్నాయి. గ్రామాల్లో కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా మద్యం లభిస్తుండడంతో అనేకమంది అధిక ధరలకు మద్యం కొనుగోలు చేసి మద్యాన్ని సేవించి ఒళ్ళును గుల్ల చేసుకుంటున్నారు గ్రామాల మధ్య మద్యం లభించడంతో మద్యం సేవించి మద్యం మత్తులో గొడవలకు దిగుతున్నారు. దీంతో రాత్రులందు మహిళలు ఒంటరిగా తిరగడానికి భయపడుతున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అన్నివేళలా అందుబాటులో ఉండడంతో యువత పెడదారి పడుతున్నారు. చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరం సర్కిల్ పరిధిలో సుమారు 8 మద్యం దుకాణాలు అధికారికంగా ఉన్నాయి. మద్యం దుకాణాలను టెండర్ల ద్వారా దక్కించుకున్న గుత్తేదారులు ధనార్జినే ధ్యేయంగా ఎంచుకొని బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం కార్వేటినగరం మండలం కేఎం పురం గ్రామం, కొల్లగుంట క్రాస్ రోడ్డులో బెల్ట్ షాపులపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రాజ్ కుమార్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించగా 98 మద్యం సీసాలు, 9 బీర్ బాటిళ్ల ను స్వాధీనం చేసుకుని ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేయడం ఇందుకు నిదర్శనం. సివిల్ పోలీసులు దాడులు నిర్వహిస్తుంటే అబ్కారీ శాఖ నిద్రావస్థలో ఉందని పలువురు విమర్శిస్తున్నారు. కార్వేటి నగరం సర్కిల్ పరిధిలో 8 మద్యం దుకాణాలు ఉండగా మద్యం దుకాణాల పక్కనే చిల్లర దుకాణాలు వెలిసి అక్కడే మద్యం తాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులను కేటాయించిందేగాని మద్యాన్ని సేవించడానికి పర్మిట్ రూములను కేటాయించలేదు. మద్యాన్ని కొనుగోలు చేసిన వ్యక్తులకు మద్యం దుకాణాల పక్కన పెద్ద పెద్ద టెంట్లు వేపించి బార్లను తలపించే విధంగామద్యాన్ని సేవించే ఏర్పాట్లను చేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడిచే విధంగా టెండర్లు దక్కించుకున్న మద్యం వ్యాపారులు ప్రవర్తిస్తున్నారని పలువురు అంటున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించి పట్టుబడితే మద్యం షాపు లైసెన్స్ లను రద్దు పరస్థామన్న ప్రభుత్వ ఆదేశాలను వ్యాపారస్తులు లెక్క చేయడం లేదని పలువురంటున్నారు. ఇదంతా అబ్కారీ శాఖ కళ్లెదుటే జరుగుతున్న తమకేమీ సంబంధం లేదన్న రీతిలో ఆ శాఖ వ్యవహరిస్తుందన్న విమర్శలు మెండుగా ఉన్నాయి. ఏది ఏమైనా కార్వేటినగరం సర్కిల్ పరిధిలో నడుస్తున్న మద్యం దుకాణాల్లో ప్రభుత్వ నియ నిబంధనలు అమల్లో లేవని, రాష్ట్ర స్థాయి అధికారులు రంగంలోకి దిగి కార్వేటినగరం సర్కిల్ పరిధిలో జరుగుతున్న మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్కిల్ పరిధిలోని ప్రజలు అంటున్నారు.

## జేఎన్టీయూఏ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

**కోట మేజర్ న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురు మల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం ఈ.సి.ఈ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న ఐ. ఇందువర్శిని, ద్వితీయ సంవత్సరం ఈ.సి.ఈ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న ఎం. ప్రసాద్ జె.ఎన్.టి.యు. పులివెందుల నందు జరిగిన హ్యాండ్ బాల్ సెలక్షన్స్ నందు పాల్గొని, ప్రతిభను కనబరిచి, జే.ఎన్.టి.యు.ఏ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక కాబడ్డారని, వీరు 25 ఫిబ్రవరి నుండి 3 మార్చ్ వరకు జరగబోవు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలలో జే.ఎన్.టి.యు. ఏ. అనంతపురం జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారని, ఈ క్రీడలు తమిళనాడు రాష్ట్రంలోని సేలం నందు గల పెరియార్ విశ్వవిద్యాలయం నందు నిర్వహించబడుతాయని, కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ వి.మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి, అన్ని విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వీరిని అభినందించారు.



## పేదలకు అందుబాటులో వైద్య సేవలు : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రాంతీయ వైద్యశాలలో సేవలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కోరారు. శుక్రవారం ఉదయం ప్రాంతీయ వైద్యశాల అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు అనువుగా ఉన్న ఈ వైద్యశాలలో అన్ని రకాల సేవలు అందచేయాలన్నారు. వైద్యులు పేదలకు సేవలు అందివ్వడంలో అలక్ష్యం ప్రదర్శిస్తు ఉపేక్షించేది లేదని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బిల్లు చెంచురామయ్య, శీలం కిరణ్‌కుమార్, చిల్లకూరు దశరధరామిరెడ్డి, ఆసుపత్రి సూనరెంటెండెట్ షరీనబేగం వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తాం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమవేశం కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా మ్యాజిస్ట్రేట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొదటిసారిగా డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి అన్నీ శాఖల అధికారులు అందరూ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అట్రాసిటీ మానిటరింగ్ సభ్యులు యేసపోగు పెంచలయ్య పాల్గొన్నారు. గూడూరు నాయుడుపేట, సూళ్లూరు పేట, వెంకటగిరి డివిజన్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, రెవెన్యూ సమస్యలపై కలెక్టర్‌కి వివరించారు. అట్రాసిటీ సమస్యలను ఆయా ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లి, అలాగే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఆరవ పార్వతయ్య తాజుద్దీన్, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావడం జరిగింది.



## వైష్ణవి డెయిరీ వద్ద కార్మికులు నిరసిన

**సెటిల్మెంట్ నగదు ఇవ్వాలంటూ ఆందోళన**

**నగదు ఇవ్వకుండా జాప్యం చేస్తున్న కంపెనీ యాజమాన్యం**

**రంగంలోకి దిగిన పోలీసులు సర్దుమనిగిన నిరసన**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పునబాక గ్రామం వద్ద ఉన్న శ్రీ వైష్ణవి డయిరీ వద్ద కార్మికులు నిరసన తెలియచేసారు. వివరాల్లోకి వెళితే ఇటీవల తిరుమలాలో లడ్డు ప్రసాదంలో వాడుతున్న నెయ్యి కల్తీ జరగడంతో తిరుమలకు నెయ్యి సరఫరా శ్రీ వైష్ణవి డయిరీ నుండి వెళ్లడంతో కేంద్ర ఫుడ్ లైసెన్స్ అధికారులు లైసెన్స్ ను సస్పెన్సు పెట్టడంతో కంపెనీ మూత పడంది. దీంతో కార్మికుల జీవితాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డట్టు అయ్యింది. కంపెనీ ప్రతినిధులు అక్కడ కొన్ని సంవత్సరాలనుండి పనిచేసిన ఉద్యోగులకు సెటిల్మెంట్ నగదు ను ప్రతి ఒక్కరికి ఇస్తామని హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీని కంపెనీ ప్రతినిధులు కార్మికులకు సెటిల్మెంట్ నందు ఇవ్వకుండా జాప్యం చేస్తుండంతో శుక్రవారం డయిరీ వద్ద కార్మికులు నిరసన తెలియచేసారు. సెటిల్మెంట్ నగదును ఇచ్చేవరకు ఇక్కడనుండి కదిలేది లేదు అంటూ వారు పోరాటం చేసారు. దీంతో ఒక్కసారిగా కంపెనీ ప్రతినిధులు కార్మికులు మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు రంగంలోకి దిగడంతో కార్మికులు నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జగదీష్, బాలరామ్, విజయ్ భాస్కర్, ముబారక్, గంగాధరం, ఈశ్వర్ పాల్గొన్నారు.



## పంచాయతీలో కనీస సౌకర్యాలు కల్పించండి

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలో కనీస సౌకర్యాలు పంచాయతీ కార్యదర్శులు కల్పించండి అని ఎంపీడీవో నాగరాజు తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులకు కార్యదర్శులకు ఏర్పాటుచేసిన పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల అవగాహనపై ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచా యతీలందు నీరు, ఉపాధి, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మురికి కాలువలు సిమెంట్ రోడ్డు ఈ కనీస సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా మండలములో 25 గ్రామ పంచాయతీలగాను 16ఎస్‌డబ్ల్యూపిసి చెత్త నుండి సంపద కార్యక్రమం చేపడుతున్నారన్నారు మిగిలిన ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు స్థల పరిశీలన పరిశీలించాలన్నారు మార్చి లోపల మిగిలిన ఎస్ డబ్ల్యూ పిసిలు నిర్మించాలన్నారు. గ్రామాలలో నాడా ఫిట్స్ ఏర్పాటు చేసి అందులోను కూడా తడి సత్తా వేయాలన్నారు వాటర్ ట్యాంకుల దగ్గర ఇన్ లైన్ క్లోరినేషన్ లేని చోట ఏర్పాటు చేయాలన్నారు ప్రతి గ్రామంలోనూ డ్వాక్రా సంఘాల మహిళలకు పాఠశాల విద్యార్థులకు పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించుటకు అవగాహన కల్పించాలన్నారు. పాంప్లెట్‌ల ద్వారా ఆటోల పబ్లిషెడ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి శ్రీనివాసులు పిఆర్ ఏఈ, సర్పంచులు ఎంఎస్ మనీ, రామ తులసి, పద్మజ రాణి, బాబునాయుడు, చంద్ర, పంచాయతీ కార్యదర్శులు రమణ, ఖాన్, జరీనా, శ్రీదేవి. హేమలత, లక్ష్మి, రజిని, రవి పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో విరివిగా ఉపాధి అవకాశాలు

### తరచూ జాబ్ మేళా: ఎమ్మెల్యే డాక్టర్ పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్‌లో పారిశ్రామికీకరణ శర వేగంగా జరుగుతున్న పరిస్థితుల్లో యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలని పరిశ్రమలకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాల ఆవరణంలో జాబ్ మేళాను ఎంఎల్ఏ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉదారంగా ఇస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో పరిశ్రమలు సైతం స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం జాబ్ మేళాలో హాజరైన హెచ్‌ఆర్ ప్రతినిధులను ఇంటర్వ్యూ ప్యానల్‌లో కలిసి జాబ్ రోల్, వేతన విషయాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని హెచ్‌ఆర్ ప్రతినిధులకు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జాబ్ మేళాలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సాంఘికంగా, రాణించాలని జీతం గురించి ఆలోచించకుండా ఉపాధి గురించి ఆలోచించి, కష్టపడి పని చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. రాబోయే నెల రోజుల్లో పెద్ద ఎత్తున మరో జాబ్ మేళా నిర్వహించి 20 నుంచి 30 కంపెనీలు పిలిపించి వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక స్కిల్ డెవలప్మెంట్ సంస్థతో చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే ప్రతి నెల గూడూరు నియోజకవర్గంలో



మినీ జాబ్‌మేళాలు కూడా నిర్వహిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యు ప్రిన్సిపల్ హనుమంతరావు మాట్లాడుతూ మా కళాశాలలో ఇలాంటి జాబ్ మేళా నిర్వహించడం ద్వారా నిరుద్యోగ యువతకి ఎక్కువ మంది ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అధికారి, ఏపీ ఎస్ఎస్‌డిసి ఆర్. లోకనాథం మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఆసరాగా ఉంటూ వివిధ కంపెనీల్లో ఉన్న ఖాళీలను పూర్తి చేసి ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈరోజు జరిగిన జాబ్ మేళాకు 178 మంది యువతీ యువకుల వివిధ కంపెనీలలో ఇంట ర్యూలకు హాజరవుగా 91మంది యువతీ యువకులు వివిధ కంపెనీ లలో ఉద్యోగ అర్హత పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా టిడిపి స్టేట్ సెక్రెటరీ కిరణ్ కుమార్, టిడిపి డిస్టిక్ స్పోక్స్ పర్సన్ బిల్లు చెంచురామయ్య డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ గాయత్రి, శ్రీనివాసరావు ప్లేస్మెంట్ ఆఫీసర్, కిరణ్ కుమార్ సీడాప్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు స్థానిక ఎస్.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కే.శివప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష శిశువు పెరుగుదలతో పాటు భావవ్యక్తీకరణకు, మానసిక వికాసానికి, దోహదపడుతుందని, మాతృభాష యొక్క ప్రాముఖ్యతని గుర్తుపెట్టుకుని మాతృభాష అభివృద్ధికి పాటుపడుతూ జీవనోపాధికి అవసరమైన ఇతర భాషల పట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. మాతృభాష విశిష్టత గురించి వైస్ ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసులు, కె.కోటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.విజయ మహేష్, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, సురేంద్ర, రవి రాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ, లక్ష్మీ హిమబిందు, కిరణ్మయి, కృపా కరుణ వాణి, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ మైమూన్, ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి ఇబ్బందులు పరిష్కరించండి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కలవకొండ గ్రామం వద్ద సాగరమాల రహదారి కారణంగా ఏర్పడుతున్న ఇబ్బందులు పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విన్నవించారు. గ్రామంలో రైతులు పొలం వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్న బాక్స్ టైపు బ్రిడ్జి ఎత్తును రెండు మీటర్ల నుంచి ఐదు మీటర్లకు పెంచాలని కోరారు. ఈ బ్రిడ్జి వలన పొలంకు వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వరి కోతల సమయంలో ట్రాక్టర్లు గడ్డి, ధాన్యం రవాణా చేసుకోవడానికి అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. అదే విధంగా సాగరమాల రహదారి నిర్మాణంలో లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నీటి పైపు లైను కలసి పోయిందన్నారు. భవిష్యత్‌లో పైపులైనుకు ఏదైన సమస్య ఉత్పన్నం అయితే రహదారి మధ్యలో వెళుతున్న పైపు లైను మరమ్మతులు కష్టంగా మారుతాయన్నారు. రహదారి మధ్యలో వస్తున్న పైపులైను దాదాపు ఒక కిలోమీటరు దూరం పక్కకు మార్చేందుకు చర్యలు తీసుకునే విధంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థను కోరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలకు ఆదేశించారు.



## మత్స్యకారుల జీవనోపాధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల సంక్షేమం, జీవనో పాధి, మత్స్య రంగం అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. చేపల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్వై) ద్వారా చిట్టమూరు




చెరువులో శుక్రవారం 1.81 లక్షల చేప పిల్లలను వదిలారు. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మనోహర్ గౌడ్, మత్స్యకార సొసైటీ సభ్యులతో కలసి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో చేపల పెంపకం ద్వారా మంచి ఆదాయాన్ని పొందడం, ఆర్థిక స్థితిని ఉన్నతంగా మెరుగు పరుచుకోగలుగుతారన్నారు. మత్స్య కారుల స్థిరమైన అభివృద్ధికి దోహదపడనుందన్నారు. మత్స్యకార వర్గాల జీవనోపాధిని పెంపొందించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించిన కిషోర్ నాయుడు అణగారిన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా, పేదల బతుకుల్లో వెలుగు నింపి, పూర్వ వైభవాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ రెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటరమణ, స్థానిక మత్స్యకార సొసైటీ సభ్యులు పూడేటి బాలకృష్ణ, బంగారయ్య, శివ, అధికారులు పలువురు పాల్గొన్నారు.

# రేపు సీఎం జిల్లా పర్యటన పట్ల ముందస్తు భద్రత ఏర్పాట్లు తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23 తేదీన ఆదివారం నాడు తూకివాకం సమీపంలోని ఆర్విఆర్ కళ్యాణం మండపం నందు నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరు కానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎస్పి సంయుక్తంగా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై (AsLలో( ముందస్తు భద్రత లైజన్) జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈనెల 23వ తేదీన ఉదయం రేణిగుంట విమా నాశ్రయం చేరుకుని రేణిగుంట మండల పరిధిలోని తూకివాకం సమీపం లోని ఆర్వీఆర్ కల్యాణ మండపంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూ వరులను ఆశీర్వదించి తిరుగుప్రయాణం కానున్న నేపథ్యంలో ముందస్తు భద్రత ఏర్పాట్లపై (AsL) సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు రవి మనోహరాచారి, శ్రీనివాసులు, ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ బాలాజీ నాయక్, జిల్లా అధికారులు, విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మన్నే, తహశీల్దార్ సురేష్ బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

## - విలువైన ప్రాణాలను కాపాడండి - ఎంపీ దగ్గుమళ్ళ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటులో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రహదారులు నెత్తురోడుతున్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో ఆవేధన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ శుక్రవారం ఢిల్లీలో స్పందించారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నాని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలు,మాసోత్సవాలను నిర్వహించి.. యువతకు అవగాహన కల్పించిందని గుర్తుచేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు..అయినా ఈ వరుస యాక్సిడెంట్స్ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానవ తప్పిదాల వల్లే చోటు చేసుకుంటున్న ఈ రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయనీ, ఈ క్రమంలో వీటినివారణకు సంబంధిత అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాలు, మాసోత్సవాల కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్న తాను, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను యువతీయువకులు వివరించినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో అధికారులకు తమ కర్తవ్యాన్ని గుర్తు చేసినట్లు వివరించారు. మరీ ముఖ్యంగా యువత తమ కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని వాహనాలను నడిపి, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని ఎంపీ సూచించారు.

# జెఈఈ టాపర్ సాయి బృందాను అభినందించిన -ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** జెఈఈ పరీక్షలో జిల్లా టాపర్‌గా రాణించిన విద్యార్థినిని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి శుక్రవారం అభినందించారు. పట్టణానికి చెందిన సాయిబృందా స్థానిక మదర్ థెరిసా జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎం.పీ.సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల మొదట్లో జరిగిన జేఈఈ మెయిన్ సెషన్స్ పరీక్షలో 98.01 శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్ గా నిలిచింది. దీంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆ విద్యార్థినీని ఎమ్మెల్యే తన కార్యాలయంలో అభినందించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని సైతం ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా కళాశాలల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ రాజేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా పెదపూడి విజయ కుమార్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు బాబు, పొన్న యుగంధర్, కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య జిల్లా కలెక్టర్‌ని కలిశారు.



# నాటు సారా తయారీకి పాల్పడితే కఠినమైన చర్యలు తప్పదు : ఎక్సైజ్ సిఐ

**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద తయ్యూరు గ్రామంలో ఎక్సైజ్ శాఖ కార్వేటినగరం సిఐ శిరీష దేవి ఆధ్వర్యంలో నాటు సారా తయారీ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సారాయి గుట్కా గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం నవోదయ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. నాటు సారా తయారీకి పాల్పడితే కఠినమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. నాటు సారా తయారుచేస్తే తనుకు వెంటనే సమాచారము ఇవ్వాలని తెలిపారు. అనంతరం ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మనవాలి రోడ్డుకు మోక్షం కలిగేనా...?

## - అవస్థలు పడుతున్న రైతులు, గ్రామస్తులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు వేచించి ప్రతి జిల్లాలో రోడ్లకు మరమ్మత్తులు, నూతన రోడ్లను ఏర్పాటు చేస్తుంది. కానీ ఓజిలి మండలంలోని మన వాలి గ్రామ పరిధిలోని మనవాలమ్మ దేవాలయం నుండి నెమల్లపూడి తారు రోడ్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పూర్తిగా గ్రావెల్ రోడ్డు కావ డం, అది దెబ్బతిని బావులను తలపిస్తుంది. ఈ రోడ్డు మీదుగా మండలంలోని పలు గ్రామాల ప్రజలు, రైతులు పనులు నిత్యం ఉద్యోగ రీత్యా మేనకూరు సెజ్‌కు ప్రయాణం, వ్యవసాయం పనుల నిమిత్తం ప్రయాణం కొనసాగిస్తుంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు బావులను తలపిస్తుండడంతో వాహనాలు దెబ్బతిని, ప్రమాదాలకు గురి అవుతున్నామని మండలంలోని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మనవాలి గ్రామానికి చెందిన సచివాలయం కర్ర బల్లవోలు గ్రామంలో ఉండడంతో గ్రామ స్తులు ఈ రోడ్డులో వెళ్లలేక నిత్యం అవస్థలు పడుతున్నామని తెలియజేస్తున్నారు. వర్షాకా లంలో ఆ గుంటల్లో నీరు చేరి పడిపోవడం జరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటార్ సైకిల్ పై వెళ్లే సమయంలో టైర్లు జారీ పక్కనే ఉన్న పంట పొలాల్లో పడిపోవడం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటు చేస్తే సుమారు 200 ఎకరాల పంట పొలాలకు కార్యకలాపాలు చేసుకునేందుకు ఉపయోగపడుతుందని స్థానిక రైతులు తెలియజేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన రోడ్డును ఏర్పాటు చేసి గ్రామస్తులకు, మండల ప్రజలకు, రైతులకు దోహదపడాలని వారు తెలియజేస్తున్నారు.



# కుంకుమార్చనకు పోటెత్తిన భక్తజనం

## - రికార్డు స్థాయిలో అర్చనలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న కుంకుమార్చనకు శుక్రవారం భక్తులు పోటెత్తారు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కుంకుమార్చన కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం మాట్లాడుతూ బోయకొండపై కుంకుమార్చన నిర్వహించిన క్రమంలో ఈ సంవత్సరం అధిక సంఖ్య దంపతుల నుంచి కుంకుమార్చనకు స్పందన లభించిందని ఆయన అన్నారు. అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన తన ఆధ్వర్యంలో జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు ఉదయాన్నే అమ్మవారికి వేద పండితులు గోవర్ధన్ శర్మ ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మకు విశేష అభిషేకం అలంకరణ గావించారు అనంతరం మూడవ రోజున 724 మంది దంపతులు కుంకుమార్చనలో ఉభయదారులుగా పాల్గొన్నారు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి స్వర్ణమ్మ కుంకుమార్చనలో పాల్గొన్నారు. కుంకుమార్చనలో పాల్గొన్న ఉభయ దారులకు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు శాలువాలతో సత్కరించి గంగమ్మ మెమెంటోలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.





# విద్యుత్ కాంతులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం : ఈఓటి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం నుండి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కావడం జరిగింది. అని ఈవో పీ బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలు రకాలు పుష్పాలు. విద్యుత్ కాంతలతో శోభామయంగా అలంకరించారు. దేవస్థానం మొత్తం డిస్కో లైటింగ్. పుష్పాలు. అనేకరకాల రంగులతో ముగ్గులతో అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా దేవస్థానం కొచ్చే భక్తులకు కనువిందు చేసే విధంగా అలంకరణలు ఉన్నాయని తెలిపారు.





## ఆర్టీసీ ఎండీని కలిసిన వైస్ మునిరత్నం



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఎండి మాజీ డిజిపి ద్వారకాతిరుమల రావను విజయవాడలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, బిఎంకే రవిచంద్రబాబులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలో ఆర్టీసీ స్థితిగతులపై ఆయనకు వివరించారు. మరిన్ని గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడపాల్సిందని ఆయనకు నివేదిక ఇచ్చారు. సీఎం సొంత నియోజకవర్గం కావడంతో కుప్పంలో ఆర్టీసీ పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని కోరారు. కుప్పం డిపోను ఆధునీకరించాలని భవిష్యత్తులో బ్యాటరీతో నడిచే బస్సులను సైతం కేటాయించాలని ఆయనకు వివరించారు. ఎండి ని కలిసిన వారిలో మాజీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు ఉన్నారు.

## స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో బీసీ ఇతర కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం రాయలపేట ఇండియన్ బ్యాంకు, మధ్యాహ్నం పెద్దపంజాణి యూనియన్ బ్యాంక్ పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. పెద్దపంజాణి యూనియన్ బ్యాంకు మేనేజర్ షరీఫ్ , రాయలపేట ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ లు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. పెద్దపంజాణి మండలానికి మొత్తం 80 యూనిట్లు టార్గెట్ కాగా, ఆన్లైన్ లో 592 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో పైన పేర్కొన్న రెండు బ్యాంకులకు సంబంధించి 281 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇండియన్ బ్యాంక్ రాయల్ పేట పరిధిలో 132 మంది, యూనియన్ బ్యాంకు పెద్దపంజాణి పరిధిలో 149 మంది మొత్తం 281 అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. సోమవారం ఉదయం ఉదయం 10 గంటలకు శంకర్రాయలపేట సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పరిధి అభ్యర్థులకు పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, పుంగనూరు స్టేట్ బ్యాంక్ పరిధి అభ్యర్థులకు ఉదయం పదిగంటల నుండి వెలుగు సమావేశ మందిరంలో, సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు కల్లుపల్లి ఇండియన్ బ్యాంక్ పరిధి అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్ ,గజేంద్ర, నాగరాజు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు, మహిళల, సైబర్ భద్రతపై అవగాహన సదస్సు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిదిలోని బాలికల వసతి గృహాన్ని నగరి సయద్ మహ్మద్ అజీజ్, కార్వేటినగరం సిఐ హనుమంతప్ప,ఎస్ఐ రాజకుమార్ సందర్శించి వారికి మహిళల భద్రత, సైబర్ భద్రత గురించి తెలియపరచి, వారి యొక్క బాగోగులు, భద్రత గురించి అడిగి తెలుసుకొని, అక్కడ ఒక సీసీ కెమెరా ను పోలీస్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడమైనది. తదుపరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కార్వేటినగరం ను సందర్శించి అక్కడ విద్యార్థులు, అద్యాపకుల వారితో మీటింగ్ నిర్వహించి, వారికి రోడ్డు, మహిళల, సైబర్ భద్రత గురించి అవగాహన సదస్సు ను నిర్వహించి రోడ్డు భద్రతకు సంబందించిన వీడియో లను చూపించి, రోడ్డు భద్రత గురించి వారిచే ప్రమాణం చేయించారు. కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం మహిళలు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత డా. చంద్రప్ప పేర్కొన్నారు. బీజేపీలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసే వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, కుటుంబంలో ఎటువంటి రాజకీయ నేపథ్యం లేనప్పటికీ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖా గుప్తాను ఢిల్లీ ముఖ్యమంత్రిని చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును పార్లమెంట్ లో అమోదించిందని ఆయన తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఢిల్లీ ప్రభుత్వం అమలు చేస్తుందని డా. చంద్రప్ప వివరించారు. 2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామజికంగా రాణిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## నూతన పింఛన్లు వివరాలను పరిశీలించిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో నూతన పింఛన్లు వివరాలను పరిశీలించి, అర్హులు నుండి అర్జీలు స్వీకరించిన ప్రత్యేకఅధికారిని లావణ్య, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, నాయకులు మునిరత్నం, కనకరాజు, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## రీ సర్వే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**– రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు**



**యాదమరి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు, రీ సర్వే లో అందిన అర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు అర్థవంతంగా ఉండాలని ఆర్డిఓ శ్రీనివాసులు రెవిన్యూ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలానికి ఓ గ్రామం చొప్పున చేపడుతున్న సర్వేలో రైతుల సమక్షంలోని భూములను రీ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పగడ్బందీగా రీ సర్వే చేపట్టాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో రీ సర్వే అర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 900 పైగా రీ సర్వే ,రెవెన్యూ సదస్సులు అర్జీలు అందాయి. మండలంలో రి సర్వే అర్జీల పరిష్కారంలో చాలా వెనుకబడి ఉంది .ఇకమీదట ఇలాగే కొనసాగితే కుదరదు.ఇప్పటివరకు ఎన్ని అర్జీల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవిన్యూ సదస్సులు అర్జీల పరిష్కారంలో చేస్తాం.... చూస్తామంటే... కుదరదు ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో రైతుల పొలాల వద్దకు వెళ్లి పరిశీలించి అర్జీ దారుల దగ్గర నుండి వారి నుండి భూమి సమస్య పరిష్కరించినట్లు స్టేట్మెంట్ విధిగా తీసుకోవాలన్నారు. మండలంలో అధికంగా జాయింట్ ఎల్ పి ఎం ఉన్నాయి, వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించండి. రీ సర్వే అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రీ సర్వే అర్జీలపై వీఆర్వోలు విలేజ్ సర్వేయర్స్,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ పార్థసారథి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్ వంశీధర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్స్ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** డిల్లీ పాలకుల చెంత బందీ అయిన తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పరిరక్షించి ప్రపంచం ముందు మేం తెలుగువారమని తలెత్తుకుని తిరిగేలా చేసిన ఏకైక సీఎం నారా చంద్రబాబు నాయుడు అని, సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండల సమగ్రాభివృద్ధి సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తోనే సాధ్యమని తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలకు భరోసా నింపుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు.డీఎస్సీ, లాండ్ టైట్లింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు.కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని, తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిన పార్టీ అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

## మేకపాటి గౌతమి రెడ్డి వర్ధంతి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆకస్మికంగా మృతి చెందిన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం నెల్లూరులోని మేకపాటి రాజమోహన్ రెడ్డి నివాసంలో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి తృతీయ వర్ధంతిని నిర్వహించారు. కిలివేటి సంజీవయ్యతో పాటు నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు హాజరై మేకపాటి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలను పరామర్శించారు. అనంతరం కిలివేటి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం నుంచి వైకాపా తరపున రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో కీలకమైన ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రానికి పెట్టుబడుల తో పాటు పరిశ్రమలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మృతిచెందిన ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. కిలివేటి వెంట వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వట్టూరు కిషోర్ యాదవ్, నాయకులు కటకం జయరామయ్య, పాలేటి నాగార్జున, వరకల చంద్ర, గంధవల్లి సిద్దయ్య, ఆకుతోట సుబ్బారెడ్డి, షబ్బీర్, తన్నమాల రమణయ్య, నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిలు ఉన్నారు.

## వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు కార్యాచరణ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** వాల్మీకులను తిరిగి ఎస్టీ జాబితాలో చేర్చడానికి కార్యాచరణ నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం వాల్మీకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం పలమనేరులో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో 69 సంవత్సరాలుగా వాల్మీకులు కోల్పోయిన ఎస్టీ పునరుద్ధరణ సాదన కోసం నియోజకవర్గ వాల్మీకి కుల పెద్దల సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. గతంలో వాల్మీకులకు టిడిపి పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వాల్మీకుల ఆకాంక్షను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి 175 మంది ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల పెద్దలు మాట్లాడుతూ ఎస్టి రిజర్వేషన్ వాల్మీకుల హక్కుని వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణకు ఎమ్మెల్యేలు సహకరించి అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలని కోరారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు రాష్ట్ర సహ అధ్యక్షుడు సద్దల జయసింహ, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు గడదేశి వెంకటరమణ, పలమనేరు అధ్యక్షులు టెక్కుపల్లి మహేష్, గౌరవాధ్యక్షులు ఎం దొరస్వామి, యువత అధ్యక్షులు తలారి రమేష్, బాగారెడ్డి, కారకుంట శ్రీనివాసులు, గంగప్ప, చలపతి, నగేష్, టి మంజునాథ, జి నాగమణి కంత, శంకర్ కుమార్, జి చిన్న, మల్లప్ప, కే మని, పి నాగేంద్ర, పి బాలాజీ ,హరి, ఏపీ వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిని నియంత్రించండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మసముద్రం పీ.హెచ్.సి పరిధిలోని పానాటూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలో, టీబీ అలర్ట్ ఇండియా సహకారంతో ఆరోగ్య క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా90 మందికి టీబీ, ఆస్తమా, బిపి, డయాబెటిక, ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు, బీసీజీ వ్యాక్సిన్ 18 నుండి 60 సంవత్సరాలు పైబడిన వాళ్లు తప్పక వేసుకోవాలని చెప్పారు. తరచూ దగ్గు, జ్వరం రావడం, బరువు తగ్గడం, గళ్ళల్లో రక్తం పడటం లాంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని డాక్టర్ రష్మిత తెలిపారు. మరియు ఊపిరితిత్తులు సమస్యలుపై ఆస్తమా, సిఓపిడి, సిలికోసిస్ వివరిస్తూ వైద్య అధికారి డాక్టర్. రష్మిత, చీలాపల్లి సిఎంసి హాస్పిటల్ డాక్టర్ అశ్విన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12 టీబీ గళ్ళ పరీక్ష శాంపుల్ సేకరణ చేశారు. ఈ క్యాంపులో టీబీ అలర్ట్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ సోమశేఖర్, పానాటూరు సర్పంచ్ పల్లవి మధుసూదన్ రెడ్డి సహకారంతో మరియు సిఎంసి స్టాఫ్ ఆశిష్, బొమ్మసముద్రం పి హెచ్ సి సూపర్వైజర్ శ్రీలక్ష్మి , టీబీ సూపర్వైజర్ మోహన్, సిహెచ్ఓ ప్రియాంక, పవిత్ర, ఏఎన్ఎం శివగామి, వీరలక్ష్మి, కలయివాని శశికళ, ఆశలు భారతి, రాధా, కోకిల, సచివాలయం సెక్రెటరీ మంజునాథ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్ష, పరిశ్రమకార్మికులు పాల్గొన్నారు.

## సుళ్ళూరుపేట నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ షబ్బీర్



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ షబ్బీర్ ను వైసిపి అధిష్టానం నియమించింది. నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ గా ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడం కోసం ఆయనను నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమించింది. షేక్ షబ్బీర్ ను నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగానియమించడంతో పలువురు వైసిపి నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అధిష్టానం తన అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని షేక్ షబ్బీర్ తెలిపారు. నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి,నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు షబ్బీర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలుగా పాకనాటి ప్రవీణ



**ఓజిలి, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం శ్రమించిన ఓజిలి మండలం మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ ను నియోజకవర్గ అంగన్వాడి వింగ్ అధ్యక్షురాలు గా నియమించడం జరిగింది. ఓజిలి మండలంలో మహిళా విభాగం తరఫున పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రవీణ్ కు తగిన గుర్తింపు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తామని, అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం మరింతగా పనిచేస్తామని ప్రవీణ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అంగన్వాడీ అధ్యక్షురాలుగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా ముమ్మడి సుబ్బారావు యాదవ్



**ఓజిలి, మేజర్న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కష్టపడి పనిచేసిన ఓజిలి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ముమ్మడి సుబ్బారావు యాదవ్ ను నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నియోజకవర్గంలో బీసీ సోదరులు సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తానని సుబ్బారావు యాదవ్ తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులుగా పూసల కుమార్ నాయుడు



**ఓజిలి, మేజర్ న్యూస్:** పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి, పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న వారికి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తున్నాడు. ఈ క్రమంలో భాగంగా ఓజిలి మండలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఇనుగుంట గ్రామానికి చెందిన యువనాయకుడు పూసల కుమార్ నాయుడు ను ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఓజిలి మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో ట్రేడ్ యూనియన్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఓజిలి మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి మరింతగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని కుమార్ నాయుడు తెలియజేశారు.

## సారా స్థావరాలపై దాడులు..11 లీటర్లు సారా స్వాధీనం



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని నక్కలాంపల్లి పరిసర ప్రాంతాల్లో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తమ సిబ్బందితో శుక్రవారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 11 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. 300 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో పోలీసులు పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు.

## టీటీడీకి మినీ ట్రక్కు విరాళం

**తిరుమల, మేజర్న్యూస్:** తిరుమల శ్రీవారికి శుక్రవారం ఒక మినీ ట్రక్కు విరాళంగా అందింది. అశోక్ లేలాండ్ కంపెనీ బిజినెస్ హెడ్ విప్లవ్ షా 6.60 లక్షల విలువైన అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన సాథీ మినీ ట్రక్కును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహన తాళాలను ఆలయ ఏఈఓ మోహన్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ సుబ్రహ్మణ్యం, అశోక్ లేలాండ్ సేల్స్ హెడ్ శ్రీకాంత్ రాజ పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రతి శనివారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ శనివారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం లక్ష్మీ నగర్ కాలనీలోని ప్రజా దర్బార్ లో అందుబాటులో ఉంటారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా సమస్యలను వినతుల రూపంలో స్వీకరిస్తారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, ఇతర సరైన పత్రాలతో ఎమ్మెల్యేని కలిసి సమస్యను వివరించవచ్చు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనవలసిందిగా కోరారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**రొంపిచెర్ల, మేజర్న్యూస్:** రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ను దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇర్షాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులు, దివ్యాంగులు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. దివ్యాంగులకు సబ్సిడీలతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అర్హత ఉన్న వారికి ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో చర్చిస్తానని అన్నారు. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధికార ప్రతినిధి దాది శ్రీను, పుంగనూరు నియోజకవర్గ దివ్యాంగుల విభాగం ఇన్చార్జి మహ్మదలీ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల వైకాపా ప్రధాన కార్యదర్శిగా ఉన్నం వాసుదేవ నాయుడు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తొట్టంబేడు మండల వైకాపా సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడుని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్య దర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా బలోపేతానికి జిల్లా అంత పర్యటించి జిల్లాలోని పార్టీ నాయకు లను. కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి 2029 సంవత్సరంలో పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేసి జగనన్నను సీఎంగా గెలిపించుకుటామని ఆయన తెలిపారు.

## వైకాపా ఉమ్మడి జిల్లాల కార్యదర్శిగా విజయశేఖర్



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** పట్టణంలోని బాలిశెట్టి విజయ శేఖర్ చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లాలు వైఎస్సార్సీపీ కార్యదర్శిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి జిల్లా కార్యదర్శి పదవి ఇచ్చినందుకు పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలలో మమేకమై పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నడిపిస్తూ. మరల వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా. మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసేందుకు నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.

## విశేష ఆభరణ అలంకరణలో శ్రీ కాలభైరవ స్వామి



**నగరి, మేజర్న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న శ్రీకాళ భైరవ స్వామి అష్టమి పూజలు అతి వైభవంగా జరిగాయి. స్వామివారికి సుగంధ ద్రవములైన పాలు, పెరుగు, పంచామృతం, విభూది, చందనం, పన్నీరు, పలు రకములైన అభిషేక వస్తువులతో విశేషంగా అభిషేకాలు జరిగాయి. అభిషేకానంతరము స్వామివారికి వివిధ రకములైన ఆభరణాలు మరియు వడమాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు , అన్న ప్రసాదములు వితరణ చేయడం జరిగింది.

## మాతృభాష రక్షణకు నడుం బిగించాలి

**పలమనేరు, మేజర్న్యూస్:** మాతృ భాషల రక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఎంఈఓలు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ తెలుగు భాషా రక్షణకు పి.తులసినాదం నాయుడు, పుష్ప దంపతులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఉన్నత ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు, బంగారుపథకాలు, పుస్తక బహుమతుల అందించారు. బహుమతులు పొందిన విద్యార్థులకు రేవనూరు మురళీమోహన్ రూ.6 వేల నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్కుమార్, దామోదర్, సిఆర్పీలు కృష్ణకుమారి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

**- శ్రీకాళహస్తి డిపో మేనేజర్ టి ముని చంద్రయ్య.**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఇచ్చేసే భక్తులకు ఆర్టీసీ తరపున ప్రత్యేక బస్సులు నడుపునున్నట్లు శ్రీకాళహస్తి డిపో మేనేజర్ టీ.ముని చంద్రయ్య తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..
శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో దర్శనానికి విచ్చేసే భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. తిరుపతి నుండి శ్రీకాళహస్తికి 40 బస్సులు, నాయుడుపేట నుండి శ్రీకాళహస్తికి 3, చెన్నై నుండి శ్రీకాళహస్తికి 9, పిచ్చాటూరు 10, గుడిమల్లం 2 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. భక్తులు రద్దీ దృష్టిలో ఉంచుకొని సందర్భంగా బట్టి బస్సులు సంఖ్య మారుతూ ఉంటాయని, అదేవిధంగా గతంలో వెంకటగిరి బస్టాండ్ వద్ద,ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు నిలుపుదల చేసేవారు, కానీ ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తులు రద్దీ దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ సూచనలతో పానగల్ ఏపీ సీడ్స్ వద్ద బస్సులను నిలుపుదల చేయాలని సూచించారు. ఏపీ సీడ్స్ దగ్గర నాన్ స్టాప్ బస్సులు మాత్రమే ఆగుతాయని, పల్లె వెలుగు, అల్ట్రా బస్సులు మిగతా బస్సులు ఆర్టీసీ డిపో కి వస్తాయని తెలియజేశారు. ఏపీ సీడ్స్ దగ్గర దిగే భక్తులు కోసం, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర దిగే భక్తుల కోసం దేవస్థానం వారు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని భక్తులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ సంస్థకు సహకరించాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**రామచంద్రపురం, మేజర్న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కమ్మ కండ్రిగలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష ఔన్నత్యాన్ని కాపాడాలని మాతృభాష మీద పట్టు సాధించినప్పుడే ఇతర భాషలు నేర్చుకోవడం సులభతరం అవుతుందన్నారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ప్రసంగిస్తూ మాతృభాష. మీద మమకారం పెంచుకోవాలని మాతృభాష తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పూనుకోవాలన్నారు. పద్యపఠనం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు విశ్వనాథం, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, శ్రీనివాసులు, వెంకట్రామయ్య, స్వయంప్రభ, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

## కైలాస గిరిపై వైభవంగా కన్నప్ప ధ్వజారోహణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాస వాసి శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు మాఘ బహుళ అష్టమి శుక్రవారం అంకురార్పణ జరిగింది. కైలాసగిరిపై వెలసిన పరమ భక్తుడు కన్నప్ప ధ్వజారోహణ కార్యక్రమం కన్నప్ప సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కంకర్యాలను పూర్తి చేశారు. మధ్యాహ్నం 2.55 గంటలకు అలంకార మండపంలో కన్నప్ప ఉత్సవ



మూర్తికి విశేష అలంకరణలు చేశారు. కన్నప్పకు ఆలయ అర్చక గణం పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా ఆలయం నుంచి కైలాసగిరిపై వెలసియున్న శ్రీ కన్నప్ప స్వామి ఆలయం వద్దకు చేర్చి అంకురార్పణ పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదమన్త్రోత్సారణల నడుమ కన్నప్ప ద్వాజారోహణం భక్తులు శివానామ స్మరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు, బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





# సింహ వాహనంపై కామాక్షి సమేత సోమస్కందమూర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన శుక్రవారం రాత్రి 7గంటలకు కపిలేశ్వరస్వామి వారు కామాక్షి అమ్మవారి సమేతంగా సోమస్కంద మూర్తిగా సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ



ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్‌రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. మృగరాజు సింహం. దేవతల్లో అత్యంత ఉత్కృష్టుడు పరమేశ్వరుడు. భక్తుల హృదయం గుహ వంటిది. ఆ గుహలో సింహం వంటి ఈశ్వరుని ఆరాధిస్తూ ఉంచుకుంటే జీవుడు ఏ భయాన్ని పొందడు. మృగరాజు వంటి శివపరమాత్మ కొలువై అభయమిచ్చి జీవనాన్ని పాలిస్తుంటే, అరిషడ్వర్గాలనే క్షుద్రమృగాల భయం ఉండదు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.





# విద్యార్థినిపై మరో విద్యార్థి అగ్ని పరీక్ష

## పీఈటీ శ్రీలత విద్యార్థిని పేరెంట్స్‌పై తిట్లు పురాణం
## మీడియాపై దురుసుగా ప్రవర్తన

**వి.కోట మేజర్ న్యూస్:** వీకోటలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో అంబేద్కర్ నగర్‌కు చెందిన గుణ కుమార్తె షర్మిక ఐదవ తరగతి చదువుతున్నది. బుధవారం సాయంత్రం మూడన్నర గంటల సమయమున తోటి విద్యార్థులతో కలిసి వాష్ రూమ్‌కి వెళ్లారు. వాష్ రూమ్ వద్ద ఐదవ తరగతికి చెందిన మరో ఇద్దరు ముగ్గురు కలిసి షర్మికను గట్టిగా పట్టుకొని కొడుతూ బలవంతంగా కుడిచేతిని పట్టుకుని అరచేతిలో కర్పూరం పెట్టి అగ్గి వెలిగించడంతో కర్పూరం వెలుగుతూ, అరిచేయి కాలిపోయింది. ఈ విషయమై గురువారం ఉదయం సుమారు 11 గంటలకు విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు మీడియా పాఠశాలకు చేరుకున్నది. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడు తుండగా అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అందరూ చూస్తుండగా పీఈటి శ్రీలత పేరెంట్స్ మధ్యలోకి చొరబడి బూతు పురాణాలు తిడుతూ, చెప్పలేని కోపంతో మీ అంత చూస్తాం, నేనెవరో తెలుసా? నాకు రాజకీయ నాయకులు అండగా ఉన్నారంటూ, బాధితురాలైన షర్మిక తల్లిదండ్రులతో పాటు మీడియాపై దుమ్మెత్తి పోసి సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించారు. అదేవిధంగా విద్యార్థుల వద్ద పీఈటీ శ్రీలత చేతులు కాళ్లు నొప్పిగా ఉన్నాయని ప్రతిరోజు మర్దన చేపించుకునేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. శ్రీలతపై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నాం.





# తిరుపతి విమానాశ్రయంలో అన్ని పనులు పూర్తయ్యాయి

## తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నె

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 2025 ఫిబ్రవరి 20న ట్రాన్స్-ఇన్స్టాల్డ్ ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, కొత్త డాప్లర్ వెరీ హైఫ్రీక్వెన్సీ ఓమ్ని రేంజ్ డిస్టెన్స్ మెజరింగ్ ఎక్విప్మెంట్‌తో పాటు 240 మీటర్ల విమానాశ్రయ రన్‌వే పొడిగింపు భాగం కమీషనింగ్ ఎం.సురేశ్, మెంబర్, వర్చువల్ మోడ్ ద్వారా ప్రారంభోత్సవం చేయగా ఏకే గుప్తా, మెంబర్ (ప్లానింగ్) సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీ మద్దిల గురుమూర్తి, శ్రీనివాస్ రావు మన్నె, విమానాశ్రయ డైరెక్టర్ తిరుపతి, విమానాశ్రయ సలహా కమిటీ సభ్యులు, ఇతర భాగస్వాముల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.



అన్నిప్రాజెక్టులలో మొత్తం ఖర్చు రూ.153.16 కోట్లు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు విమానాశ్రయ కార్యక్రమాలను మెరుగుపరిచారు డాప్లర్ వెరీ హై ఫ్రీక్వెన్సీ ఓమ్ని రేంజ్ అండ్ డిస్టెన్స్ మెజరింగ్ ఎక్విప్మెంట్ : రన్‌వే-26 కోసం కొత్త మోపియన్స్ ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు. గరిష్ట విమానాల నిర్వహణ సామర్థ్యం రోజుకు 100 విమానాల నుంచి 200 విమానాలకు పెరుగుతుంది. ప్రాజెక్టు వ్యయం రూ. 5.61 కోట్లు.



**ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్:** థాలెస్ కేట్-1 రూ. 4.4 కోట్ల అంచనా వ్యయంతో ట్రాన్స్-ఇన్స్టాల్ చేశారు. వల్ల కనీస దృశ్యమానత అవసరం 1500 మీటర్ల నుండి 700 మీటర్లకు తగ్గుతుంది. అన్ని వాతావరణ పరిస్థితులలో విమానాలు సజావుగా దిగడానికి వీలుగా గ్లైడ్ యాంగిల్ కూడా 3.2 డిగ్రీల నుండి 3 డిగ్రీలకు తగ్గించగలుగుతున్నారు.

**రన్‌వే:** ప్రస్తుతమున్న 2285 మీటర్ల పొడవు గల రన్‌వేను బలోపేతం చేసి, ఇరువైపులా వరుసగా 240 మీటర్లు, 1285 మీటర్లు మేరకు పొడిగించడం జరిగిందనీ, దీని వల్ల అందుబాటులో ఉన్న రన్‌వే పొడవు 3810 మీటర్లు అవుతుంది, దీనివల్ల బోయింగ్ 777/ఎయిర్‌బస్330 వంటి విశాల విమానాలు తిరుపతి విమానాశ్రయంలో విజయవంతంగా దిగగలవు. భారతదేశంలో (ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) నిర్వహిస్తున్న రన్‌వేలన్నింటిలో ఇది అత్యంత పొడవైనది. రన్‌వే విస్తరణ పనులకు మొత్తం వ్యయం రూ.143.15 కోట్లు అని తిరుపతి విమానాశ్రయ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## గోసాల కురపల్లిలో వైద్య శిబిరం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పరిధిలోని గోసాల కురుపల్లిలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వేలూరు సిఎంసి వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటిని పరిశీలించి వైద్య సేవలు అందించారు దీర్ఘకాలిక వ్యాధులైన బిపి మధుమేహం అసంక్రమిత వ్యాధుల గురించి వివరించి వాటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు అంటువ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల వైద్యాధికారి పవన్ కుమార్ సిఎంసి వైద్య సిబ్బంది స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు క్షేత్రంలో అందుబాటులో యూరియా

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలంలో ఉన్న రైతులకు అన్నూరు, కతెరపల్లి, డి.ఎం.పురం, కార్వేటినగరం, కొల్లగుంట రైతు క్షేత్రంలో నందు యూరియా అందుబాటులో ఉన్నది, కావాల్సిన రైతులు తమ పట్టా పాస్బుక్, ఆధార్ తీసుకుని వెళ్లగలరు, మండల వ్యవసాయ అధికారిణి, హేమలత, తెలిపారు.

## కుప్పం పబ్లిక్ స్కూల్‌లో వార్షికోత్సవ సంబరాలు



కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం పట్టణంలోని కుప్పం పబ్లిక్ స్కూల్‌లో వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్ఫూర్తిదాయక వక్త చెన్నై వి.పి.పొన్నుస్వామి విచ్చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దుల ప్రవర్తన పట్ల తల్లితండ్రులు పర్యవేక్షణ అవసరమని తెలియజేశారు. దక్షణాది సినిమా నటుడు మరియు వినోదాత్మక వేదికా ప్రదర్షకులు రోబో గణేషన్ ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకొన్నాయి. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు తల్లితండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యాసంస్థల అధినేత పిసి నాగరాజు, పబ్లిక్ స్కూల్ చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, సీఈఓ సాగర్ రాజ్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, కెపిఎస్ ప్రిన్సిపల్ దమయంతి, కేజేసీ ప్రిన్సిపాల్ సుప్రియ, కేడీసీ ప్రిన్సిపల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి దీప్తి మాధురి గుండె ఆపరేషన్ కోసం రూ 35 వేలు ఆర్థిక సాయం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి జీవకోనకు చెందిన ఆటో డ్రైవర్ మనోజ్ కుమార్ మోహన తల్లిదండ్రుల కుమార్తె ఎస్ దీప్తి మాధురి (13) గుండె ఆపరేషన్ కోసం దాదాపు 35 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. వారి కుటుంబ ఆర్థిక దయనీయ పరిస్థితిని గుర్తించిన రుయా శ్రీ వెంకటేశ్వర అంబులెన్స్ సర్వీసెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు డి కన్నయ్య ఉపాధ్యక్షులు వి కృష్ణమూర్తి భీమయ్య ట్రెజరర్ సురేష్ కమిటీ మెంబర్లు బాలాజీ ఎన్ నరసింహులు భాస్కర్ మల్లి, శివ డి నరసింహులు శీను మొత్తం అసోసియేషన్ నేతలు సభ్యులు కలిసి వారి చేతుల మీదుగా 35వేల రూపాయలను ఆటో డ్రైవర్ చిన్నారి దీప్తి మాధురి తండ్రి మనోజ్ కుమార్ కు నగద రూపంలో అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆ చిన్నారి గుండె ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అంద చేయాలి అనుకుంటే 8977765058,9494965235 లను సంప్రదించవచ్చునని అసోసియేషన్ నేతలు కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ముగిసిన ఆవుల పబ్బం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని 12 గ్రామాలకు సంబంధించిన ఆవులు పబ్బం ముగిసింది వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో పరికితున్న కాటమరాజు ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో కాటమరాజును ఊరేగించి విశేష పూజలు నిర్వహించారు సంక్రాంతిని తలపించేలా పశువులను అందంగా అలంకరించి ఊరేగించారు ఆమెని గుంట పరికి దొన గడ్డం వారి పల్లి పంచాయతీలకు చెందిన గ్రామాల ప్రజలు పండుగను ఘనంగా జరుపుకున్నారు గ్రామాలు విడిచి బయట ప్రాంతాలకు వెళ్లి వచ్చిన వారితో పల్లెలన్నీ నిండుగా కనిపించాయి చాందిని బండ్లు ఆకర్షణగా నిలచాయి.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గ అసోసియేషన్ ఆఫ్ సెక్రటరియేట్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలను పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ విద్యాసాగర్, అసోసియేషన్ ఆఫ్ సెక్రెటరియేట్ ఇంజనీర్స్ మెంబర్స్ బాలచంద్ర, సమీర్, కళ్యాణ్ కృష్ణ, కార్తీక్, భాగ్యరాజ్, వసీం, మురళి, శ్రీరాము, టిప్పు సుల్తాన్, ఆదామ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## కూలీ రేట్లు పెంచకపోతే ఉద్యమం తప్పదు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి అంటేనే వస్త్ర పరిశ్రమ గుర్తొచ్చేలా మరమగ్గ కార్మిక రంగం పేరుగాంచిందని, అలాంటి మరమగ్గ రంగాన్ని నమ్ముకున్న నేతన్న మాత్రం నేడు సరైన కూలీరేట్లు అందక చితికి చతికిల పడుతున్నాడని. నగరి నియోజకవర్గంలో మాత్రం దాదాపు పదివేల కుటుంబాలు 50 వేల మంది జనాభా నేత వృత్తి మీదే ఆధారపడి జీవిస్తుందని.ముడి సరుకులు ధరలు, నిత్యవసర సరుకులు ధరలు,పెట్రోల్, డీజిల్ ధరలు, విద్యుత్ చార్జీలు పెరుగుతున్న కూడా తమకు మాత్రం కూలీ రేట్లు పెంచలేదని, 2012 సంవత్సరం తర్వాత మరమగ్గ కార్మికులకు అసలు కూలి రేట్లు పెంచలేదని, ఈ కారణంగా 2022వ సంవత్సరం జూన్ నెలలో సిఐటియు సంఘం ఆధ్వర్యంలో మరమగ్గ కార్మికులు అందరూ కూడా ఏకతాటి పైకి వచ్చి కూలి రేట్ల పెంపుపై దాదాపు 15 రోజుల పాటు వివిధ రూపాలలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగినదని, అయినా కూడా ప్రభుత్వం నుంచి గానీ ప్రభుత్వ అధికారుల నుంచి నుంచి గానీ ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరుపతి - చెన్నై హైవే రోడ్డు మీద దాదాపు నాలుగు గంటల పాటు బైఠాయించడంతో చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి నగరి ఆర్డివో మరియు తాసిల్దారు వారి ఆధ్వర్యంలో మరమగ్గ కార్మికులతో కూలీ రేటు పెంపుపై మాస్టర్ వీవర్లతో తాము చర్చ సమావేశం నిర్వహించి కూలీ రేట్లు పెంచుతామని హామీ ఇవ్వడంతో మరమగ్గ కార్మికులు సమ్మెను విరమించుకున్నారని,ఆ తర్వాత 2022 జూన్ 18 తారీఖున కలెక్టర్ ఆదేశాల మేరకు నగరి ఆర్డీవో సుజన మరియు తాసిల్దార్.చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో చిత్తూరు జిల్లా లేబర్ అధికారుల సమక్షంలో మాస్టర్ వీవర్లు మరియు మరమగ్గ కార్మికుల మధ్య కూలీ రేటు పెంపుపై దాదాపు నాలుగు రౌండ్ల చర్చ జరిపి ఒక మీటర్ కు రెండు రూపాయల 50 పైసలు చొప్పున పెంచుతామని హామీ ఇవ్వడం జరిగినది. 2022 వ సంవత్సరంలో జరిగిన చర్చలు అందుకు సంబంధించిన రికార్డ్స్ తాను తెప్పించుకొని పరిశీలించి మాస్టర్ వీవర్లను కూడా పిలిపించి చర్చలు జరిపి మరమగ్గ కార్మికులకు న్యాయం చేస్తానని నగరి ఆర్డిఓ.భవాని శంకరి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు సంఘం కోశాధికారి. షణ్ముగం, గణపతి, కేవీపీస్ నాయకులు మయిలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలి



**పలమనేరు, మేజర్ న్యూస్:** జిల్లా మలేరియా అధికారిబి. వేణుగోపాల్ ఆకస్మికంగా యూపీఎస్సీ కాకాతోపు, మదనపల్లె రోడ్డు,ఎం.సి.ఆర్ నగర్ నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ వెంట వెళ్లి ఇంటింటికి దోమల వలన వచ్చు వ్యాధుల గురించి వాకపు చేయడం జరిగినది. ఇందులో ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల మంచినీటి నిల్వలు అలాగే మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తప్పనిసరిగా దోమతెరలను వాడాలని 5సంవత్సరముల లోపు పిల్లలు, 60 సంవత్సరములు వారు ఉన్న ఇండ్లలో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని అలాగే ఇంటి చుట్టుపక్కల పనికిరాని టైర్లు సీసా పెంకులు మొదలగు వాటిని తొలగించాలని ప్రజలకు ఆరోగ్య విద్య బోధించడం జరిగినది. ప్రతి ఏ.ఎన్.ఎం,ఆశ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 100 ఇండ్లను తనిఖీ చేసి దోమలు నిల్వ ఉన్న ప్రదేశాలను తొలగించాలని తొలగించని మంచినీటి నిల్వలలో అబేటు ద్రావణాన్ని పిచికారి చేయాలని అలాగే జ్వరపు కేసులను గుర్తించిన వారికి రక్త పూతలు సేకరించి వాటిని అదే రోజు ల్యాబ్ కు పంపించాలని తెలిపారు.వాటి వివరములను తప్పనిసరిగా ఎం ఎఫ్ టు రిజిస్టర్లో నమోదు చేయాలని వాటి వివరములను సబ్ యూనిట్ అధికారి జయశంకర్ కు తెలియజేయాలని తెలిపారు. అలాగే పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆరోగ్య సిబ్బంది పార్వతి, ఆశాలు షాహినా,ప్యారి, తదితరులు పాల్గొన్నారు.

## జీవన నాణ్యత మెరుగుపరచడం క్లినికల్ ట్రయల్స్ ద్వారా సాధ్యం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** క్లినికల్ ట్రయల్స్ ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో జీవిస్తున్న వ్యక్తుల జీవన నాణ్యత మెరుగుపరచవచ్చని ఎస్ ఆర్ ఎమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫార్మసీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె కవిత తెలిపారు మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల లో రెండు రోజుల పాటు జరిగే జాతీయ కాన్ఫరెన్స్ లో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు, కరెస్పాండెన్ సుమలత లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రపంచవ్యాప్త క్లినికల్ ట్రయల్స్ యొక్క అభివృద్ధి, సవాళ్ళు, అవకాశాలు పోకడలనే అంశంపై పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఔషధ అభివృద్ధి ప్రక్రియలో క్లినికల్ ట్రయల్స్ పాత్ర కీలకమని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ కొత్త ఔషధ యొక్క పనితీరును క్లినికల్ ట్రయల్స్ ద్వారా అంచనా వేయవచ్చని తెలిపారు రెండు రోజులు పాటు నిర్వహించే సదస్సుల్లో పాల్గొన్న వివిధ కళాశాలల్లోని ప్రతినిధులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో శ్మశాన వాటిక సమస్య



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలోని ఆలత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న కొద్ది లక్ష్మీపురం గ్రామానికి స్మశాన వాటిక స్థలాన్ని తహసిల్దార్ వారి సిబ్బంది సర్వేయర్లు వీఆర్వోలు సర్వే నిర్వహించి స్మశానవారికి స్థలాన్ని లక్ష్మీపురం గ్రామ ప్రజలకు కేటాయించడం జరిగింది. కానీ కొద్ది రోజులు గడిచిన తర్వాత కొంతమంది అధికార గర్వంతో పోలీసులను అడ్డుపెట్టుకొని తహసిల్దార్ కేటాయించిన స్థలంలో అక్రమంగా, జెసిబి సహాయంతో పూడ్చి వేయడం జరిగింది వారిని వివరణ కోరగా ఎమ్మార్వో చెప్పారు. మేము చేసాము అని లక్ష్మీపురం గ్రామ ప్రజలతో వాగ్వాదానికి దిగారు. దీనిని లక్ష్మీపురం గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. లక్ష్మీపురం గ్రామ ప్రజలకు న్యాయం న్యాయం చేయాలని, రెవిన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి గతంలో ఆక్రమణలకు గురైన శ్మశాన వాటిక సర్వే నిర్వహించి, లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని లక్ష్మీపురం గ్రామస్తులు తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించడం పౌరులందరి బాధ్యత

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పై అవగాహన చాలా ముఖ్యమని, రోడ్డు భద్రత నియమాలు తెలుసుకోవడం, పాటించడం పౌరులందరి బాధ్యత అని తెలియజేశారు. అంతే కాకుండా విద్యార్థులందరూ మత్తు పానీయాలు జోలికి పోకుండా తాము జాగ్రత్తగా ఉండడమే కాకుండా మీ తోటి వారికి కూడా అవగాహన కల్పించండి అని పిలుపునిచ్చారు. కార్వేటి నగరం సిఐ అందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ పాటిస్తూ హెల్మెట్ టు, సీట్ బెల్ట్‌లను ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలియజేశారు. రోడ్డు భద్రత గురించి పోస్టర్స్ తయారుచేసిన విద్యార్థి భాను ప్రకాష్‌ను డిఎస్పి అభినందించారు. ఈ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో డి.ఎస్.పి అయినా సయ్యద్ మహమ్మద్ అజీజ్ విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, లతా, సుబ్బారావు, రఘురాం, హరిబాబు, కార్తీక్, జోగి ప్రసాద్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్న కూతురే కొడుకై కొరివి పెట్టింది

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో కన్ను మూసిన తల్లికి, అన్నీ తానై కొడుకుతో సమానంగా అంత్యక్రియలు నిర్వహించిన మహిళ కథనం ఇది. ఈ సంఘటన ఏర్పేడు మండలం, పంగూరులో జరిగింది. సుబ్బరామయ్య, పుల్లమ్మ దంపతులకు కొడుకులు లేరు. కొంతకాలం క్రితం తన తండ్రి మరణించగా, గురువారం అనారోగ్యంతో తల్లి పుల్లమ్మ మృతి చెందడంతో ..పీలేరులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న భారతి అనే మహిళ అన్నీ తానై తన తల్లికి అంత్యక్రియలు నిర్వహించి మాతృ ఋణం తీర్చుకుంది. ఈ సంఘటన పలువురిని దుఃఖంలో ముంచి వేసింది.



## మాతృభాషకు ప్రాధాన్యత ఇద్దాం

**- లిటిల్ స్టార్స్ హై స్కూల్ కరస్పాండెంట్ డా పసుపులేటి ప్రసూన**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ పురస్కరించుకొని లిటిల్ స్టార్ హై స్కూల్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మస్తానమ్మ (డీన్ ఐఐటి ఒంగోలు) మరియు బొంద రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మాతృభాష అంతరించిపోతున్న నేటి కాలంలో నేటి సమాజానికి మాతృభాష గొప్పతనాన్ని చాటి చెప్పిన లిటిల్ స్టార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి నుండి నేర్చుకునే భాష మాతృభాష అని మరియు మాతృభాష తల్లి పాలు వంటిది అని తెలియజేశారు.. అలాగే నేటి సమాజంలో ఆంగ్ల మరియు హిందీ ప్రాముఖ్యత పెరుగుతున్న రోజుల్లో మాతృభాషకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నా లిటిల్ స్టార్ విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పద్యాలు, భ్రమకపదాలు, పొడుపు కథలు, బుర్రకథలు, నాటకాలు, హరికథలు, నృత్యాలు, సామెతలు, ఆటలు, పాటలతో ఉత్సాహంగా పాల్గొని మాతృభాష గొప్పదనాన్ని చాటీ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పసుపులేటి ప్రసూన మరియు ప్రిన్సిపల్ బొంతల రాజేష్, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి. అమ్మవార్లకు పట్టు వస్త్రాలు

21సీటీఆర్50



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు చెన్నైకు చెందిన వ్యాపార వేత్త సేయ్యదురై. నాగరాజన్, పి నాగేంద్ర రావులు ద్వారా 4 లక్షలు విలువగల పట్టు వస్త్రాలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో పీ బాపి రెడ్డి ద్వారా శుక్రవారం సమర్పించారు. అమ్మ వారికి 26 పట్టు చీరలు, స్వామి వారికీ 13 పట్టు పంచలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండితులు. అర్చకులు పాల్గొన్నారు.

## దేవస్థానం అన్నదాన సత్రంలో వంటలు పరిశీలన

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు వడ్డించే అన్నదాన సత్రమును మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ శుక్రవా రం తనిఖీ చేశారు. బృందమ్మ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు రుచికం మైన భోజనాలు వడ్డించాలని తెలిపారు. ప్రతిరోజు భక్తులకు అన్ని రకాలు వసతులు కల్పించి భోజనాలు సరిపడే విధంగా వడ్డించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# టిటిడి బోర్డు మెంబర్‌ను ఉద్యోగులు నిందించడం తగదు

**-ఉద్యోగుల సంక్షేమం కోసమే పరితప్పిస్తున్న బోర్డు మెంబర్ నరేష్ కుమార్**

**-నాయి బ్రాహ్మణ కుల సంఘ నేతలు**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం నాయి బ్రాహ్మణులుగా భక్తి భావంతో ఈ రోజు వరకు ఎటువంటి మచ్చ లేకుండా తమ వంతు సేవ చేస్తున్నట్లు జనసేన పార్టీ నాయకుడు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు ఆవులపాటి బుజ్జిబాబు పేర్కొన్నారు.ఈ క్రమంలో బుధవారం తిరుమల శ్రీవారి ఆలయ ముఖద్వారం వద్ద జరిగిన ఘటనపై టిటిడి ఉద్యోగులు తమ కులానికి చెందిన టిటిడి బోర్డు సభ్యుడు నరేష్ పై తీవ్ర ఆరోపణలు చేస్తూ నిరసనలకు పాల్పడటం బాధాకరంగా ఉన్నదని విచారణ వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తమ సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. టీటీడీ దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వగానే ఆయన ఇచ్చిన హామీ మేరకు బీసీ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన కుప్పం నివాసి అయిన వైద్యం శాంతారావుకి, అలాగే కర్ణాటక రాష్ట్రానికి చెందినమరో నాయి బ్రాహ్మణులు నరేష్ కుమార్ కి టిటిడి పాలకమండలి సభ్యులుగా ఇచ్చినందుకు వారికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని వర్షం వ్యక్తం చేశారు. ఈమధ్య తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకుంటున్న కొత్త నిర్ణయాల వల్ల ఉద్యోగులు తమదైన శైలిలో భక్తులకు,విఐపి లకు తేడా లేకుండా వారికి నచ్చిన రీతిలో వారు విధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు.బుధవారం జరిగిన టిటిడి పాలక మండలి సభ్యులు నరేష్ కుమార్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయినప్పటి నుంచి దానికి పది నిమిషాల ముందు మహా ద్వారం గుండా ఎవరెవరు వెళ్లారు..? అన్నది ఎక్కడా సిసి టీవీ ఫుటేజ్ బయట పెట్టలేదన్నారు.బోర్డు సభ్యులుగా వారికి మహా ద్వారం గుండా పోయే అవకాశం ఉన్న,కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తిగా బోర్డు మెంబర్ మహా ద్వారం గుండా వెలుపలికి వచ్చే సమయంలో టిటిడి ఉద్యోగి అవగాహన రాహిత్యంగా వ్యవహరించడం సబబుగా లేదన్నారు. తరతరాలుగా నాయి బ్రాహ్మణులుగా మంచి కట్టు,సాంప్రదాయంతో భగవంతుడు సేవలో తాము కూడా శాశ్వత,కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఇతర ఉద్యోగస్తులతోపాటు సమైక్యంగా పనిచేసుకుంటూ శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో నిరంతరం ఉంటున్నామని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మా సేవలను గుర్తించి టీటీడీ బోర్డు మెంబర్ గా మా కులానికి సంబంధించిన ఇద్దరిని నియమించి రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణకట్టలో పనిచేస్తున్న మా సమస్యలను గుర్తించి వాటిని నిషేధిస్తున్న ఈ తరుణంలో మాపై ఇటువంటి వివక్ష చూపడం బాధ కలిగించిందన్నారు.తాము నిజంగానే టీటీడీ ఉద్యోగి పట్ల దురుసుగా ప్రవర్తించి ఉంటే కర్ణాటక రాష్ట్రానికి చెందిన బోర్డు మెంబర్ నరేష్ కుమార్ భాష బేధం వల్ల జరిగిన తప్పిదానికి, దానికి ముందు జరిగిన సీసీటీవీ ఫుటేజ్ ను రిలీజ్ చేసి ఎంతమంది ఆ రోజు ముఖద్వారం ముందు బయటకు ప్రవేశించారన్న వీడియోను టీటీడీ యాజమాన్యం విడుదల చేయాలని కోరారు.నారీశక్తి అవార్డు గ్రహీత, శ్రీవారి కళ్యాణకట్ట మహిళా క్షురకుల వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.రాధాదేవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకునే నిర్ణయాల పట్ల తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలోకి వస్తున్న తమ తరతరాల ప్రవృత్తి దారులను గుర్తిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకు పదవులు ముట్ట చెప్పడం ఆనందదాయకంగా ఉందన్నారు.టీటీడీలో చిరు ఉద్యోగిగా ఉన్న చీర్ల కిరణ్ అనే వ్యక్తి టిటిడి ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ అని చెప్పుకుంటూ గత టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కనుసనల్లో పనిచేస్తుండేవారు అనే ఆరోపణలు ఎక్కువగా ఉండేవన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఈయన టిటిడిలో విధులు నిర్వహించకుండా చిరుద్యోగి అయినప్పటికీ అధికారి స్థాయిలో సిబ్బందిపై హుకుం జారీ చేసేవాడని ఆరోపించారు.ఇప్పుడు కూడా టీటీడీ బోర్డు మెంబర్ పై వచ్చిన ఆరోపణలను ప్రతిపక్ష వైసిపి పార్టీ నేతల కనుసనల్లోనే ఉద్యోగులను రెచ్చగొట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టడం దుర్మార్గపు చర్య అని చెప్పారు.అలాగే కళ్యాణ కట్టలో పనిచేస్తున్న వంకిపురం పవన్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ప్రతిపక్ష వైసిపి పార్టీకి చెందిన నేతలతో తిరుగుతూ కళ్యాణ కట్ట విధులు నిర్వహించకుండా ఉద్యోగ సంఘ నేతగా చలామణి అవడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చీర్ల కిరణ్,వంకి పురం పవన్ కార్యకలాపాలపై టీటీడీ ఉన్నతాధికారులు,విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న టిటిడి పాలకమండలి సభ్యుడు నరేష్ కుమార్ మాటలను వ్యంగంగా చిత్రీకరిస్తూ టిటిడి ఉద్యోగులు నిరసనలు,ధర్నాలు చేయడం సబబుగా లేదని ఖండించారు. టిటిడి దేవస్థానం వారు సోషల్ మీడియాలో విడుదలైన వీడియోకు ముందు జరిగిన ముఖద్వార ప్రవేశ,బయటకు వచ్చిన వీడియోను కచ్చితంగా విడుదల చేయాలని కరాకండిగా తేల్చి చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘ నేతలు పాల్గొన్నారు.



## నేనున్నానని.. మీకేం కాదు

**- చంద్రగిరిలో పార్టీ నేతలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** "నేనున్నాను అన్నా.. మీకేం కాదు..! మీ ఆరోగ్యం కుదుట పడేంత వరకు ఎటువంటి సాయం కావలన్నా నేను చేస్తాను.. మీకు మెరుగైన వైద్యం అందించడానికి కూడా పెద్ద ఆసుపత్రిలో నేనే అపాయింట్మెంట్ బుక్ చేసి మీకు కంటి చూపు వచ్చేలా చూస్తాను.. అధైర్య పడవద్దు.. అంటూ చంద్రగిరి మండలం భారతీ నగర్ లో నివాసం ఉంటున్న వైసీపీ నేత పసల నాగరాజుకు చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భరోసా ఇచ్చారు. చంద్రగిరి మండలంలో తన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో కలసి శుక్రవారం పర్యటించిన మోహిత్ రెడ్డి ముందుగా నాగరాజు ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గత కొంత కాలంగా షుగర్ వ్యధితో బాధ పడుతూ కంటి చూపు కోల్పోయిన నాగరాజుకు మానసికంగా కుంగి పోవద్దని ధైర్యం కల్పించారు. అతిపెద్ద కంటి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తానని హామీ ఇచ్చి ధైర్యం కల్పించారు. అనంతరం చర్చి వీధిలో నివాసముంటున్న వైసీపీ నేత నర్లా నజరత్ ఇంటికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సమాచారం ఇస్తే సాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం శ్రీనివాస మంగాపురం చేరుకుని తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్నేహితుడు మహేందర్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలా అనారోగ్యం భారిన పడ్డ పార్టీ నేతలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నేనున్నానని.. మీకేం కాదని భరోసా కల్పించడంతో స్థానికంగా పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం నిండుకుంది. ఈ పరామర్శలో స్థానిక పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు వున్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మీడియా సెంటర్ ప్రారంభం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈవోటి బాపిరెడ్డి. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వై కోటేశ్వర బాబు. ప్రధాన కార్యదర్శి పి హరీష్ రాయల్ ఆధ్వర్యంలో మీడియా సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఇంద్రభంగా ఈవో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వార్తలు సేకరణకు ఈ మీడియా సెంటర్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పాలక పరిధిలో 8వ వార్డులో సీఎంటీ రోడ్డులో సిమెంట్ రోడ్ నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, వి.సురేంద్ర కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోటోల మార్ఫింగ్‌పై ఫిర్యాదు

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** సోషల్ మీడియా వేదికగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు, ఫోటోల మార్ఫింగ్‌లపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసిన యువజన విభాగం అధ్యక్షులు ఉదయ్ వంశి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలకచెర్ల గోపాల్ రెడ్డి, అధికారప్రతినిది పసుపులేటి సురేష్, 14వ డివిజన్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, యువజన విభాగం కార్యదర్శి మల్లం రవి, సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్ బచ్చు ప్రకాష్, చందు.



## డైట్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ డైట్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మబడి నేర్చుకున్న భాష మాతృ భాషిని ఇప్పుడు మరవకూడదన్నారు. జీవనోపాధి కోసం ఎన్ని భాష లు నేర్చుకున్న అమ్మ భాషను మరవకూడదన్నారు. డైట్ కళాశాలలో అధ్యాపకులు అంతర్జాతీయ మాతృభాష గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఛాత్రోపాధ్యాయులకు అనేక సూచనలు ఇవ్వడం జరిగింది. సంస్కృతి కార్యక్రమాలు నాటికలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంగల్ రాజు, మహమ్మద్ రఫీ, వెంకట రమణ, నాగరాజు నాయక్, దేవప్రసాద్, శ్రీనివాసులు, అనిత ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



## రుణమాఫీ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కి వినతి

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** ఏ.పి. రాష్ట్ర యస్సి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ చిత్తూర్ జిల్లా పర్యటనలో భాగంలో తిరుపతి కి విచ్చేసిన సందర్భంగా అంబెద్కర్ భవనము చైర్మన్ డాక్టర్ పి. పరమశివన్, యస్సి లీడర్లు, లోన్లు తీసుకున్న లబ్ధి దారులు మర్యాద పూర్వకంగా కలిసి గతంలో ఎస్సి కార్పొ రేషన్లో తీసుకున్న లోన్స్ కరోనా మహమ్మారి వలన ఆర్థికంగా నష్టపోయి, కుటుంబ సభ్యులను పోగొట్టుకోవడం వలన లోన్లు తీసుకున్న వారు తిరిగి చెల్లించలేకపోయారు. అందువలన బకాయిలున్న లోన్లన్నీ కూడా రుణమాఫీ చేయాలనీ, అదేవిధంగా గత అయిదు సంవత్సరాలుగా సబ్ ప్లాన్స్ నిధులు అలాగే ఉన్నాయని. ఒక్క లోన్ కూడా ఇవ్వలేదని, సబ్ ప్లాన్స్ నిదులనుండి కొత్త లోన్లు ఇవ్వాలని కార్పొరేషన్ చైర్మన్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు అయన సానుకూలంగా స్పందించారు. ఇందులో పాల్గొన్నవారు అంబెద్కర్ భవనం చైర్మన్ డాక్టర్ పి. పరమశివన్, సభ్యులు పి. ఇంద్రముని, పుష్పరాజ్, ఆర్.పి.ఐ. అంజయ్య, డాక్టర్ జి. ధనశేఖర్, ఇ.గోపి, ఎస్.కుమార్, ఎం.ప్రభు, పి. ప్రభాకర్, పి. మునివాసు, పి. గిరి, కే.రాజేష్ మరియు లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు సులభతరం చెయ్యండి

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** ఎస్.సి. కార్పొరేషన్ రుణాలకు ఎలాంటి గ్యారంటీ భద్రత లేకుండా బ్యాంకర్‌కు లబ్ధిదారుడు మధ్య ఎటువంటి మధ్యవర్తులు లేకుండా రుణాలు మంజూరు చేసెలా సులభతరం చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కు,తిరపతి జిల్లా ఎస్సీ .ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యుడు పునభాకం వాలముని విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో శుక్రవారం విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు తిరుపతి జిల్లా ఎస్సీ .ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యుడు పునభాకం వాలముని పాల్గొని మాట్లాడుతూ ఎస్.సి. కార్పొరేషన్ నుండి రుణాలు తీసుకునే బాధ్యత వహించే లబ్ధిదారులకు ఎటువంటి భద్రత (కోలెటరల్) గ్యారంటీ లేకుండా రుణాలు మంజూరు చేయడానికి సంబంధించి సక్రమమైన చర్యలు తీసుకోవాలని, తిరుపతి జిల్లా నగర రోడ్ల పక్కన కూర్చొని చెప్పులు కుట్టుకుంటూ ఉండే చర్మకారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరపతి జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.




## సఫాయి కరంచారీల సేవలు అమూల్యమైనవి : కలెక్టర్




**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** సఫాయి కరంచారీల సేవలు అమూల్యమైనవనీ, వెల కట్టలేనివనీ, వారిని గౌరవ ప్రదంగా చూడాలని , వారికి సంబంధించిన పథకాలు వారికి సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా మాన్యువల్ స్కావెంజర్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తో కలిసి నిర్వహించారు. సఫాయి కరంచారీలకు నాణ్యమైన యూనిఫాం అందిస్తున్నామని, సఫాయి కరంచారీల సేవలు అమూల్యమైనవని, వెల కట్టలేనివని, వారిని గౌరవప్రదంగా చూడాలనీ, వారికి సంబంధించిన పథకాలు వారికి సక్రమంగా సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రీన్ అంబాసిడర్ లకు పేమెంట్స్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎల్డిఎం సమన్వయంతో వారికి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అందుకొరకు త్వరలో సమావేశం ఏర్పాటు చేయమని అధికారులకు సూచించారు. వారి పిల్లలకు స్కాలర్షిప్స్ ఇచ్చే అంశంపై అలాగే ప్రైవేట్ హాస్టల్లో మాన్యువల్ స్కావెంజర్ లకు కనీస వేతనాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నేషనల్ సఫారీ కరంచారి కమిషన్ చైర్మన్, జాతీయ సఫాయి కరంచారి సభ్యులు జిల్లాను సందర్శించి సమీక్ష నిర్వహించారని తెలిపారు. తిరుపతి పట్టణం నందు మాన్ హోల్ శుభ్రపరిచే క్రమంలో చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు వివరిస్తూ.. థియేటర్లలో, రైల్వేలలో మున్సిపల్ పరిధిలో సఫాయి కరంచారి పనులు చేపట్టే వారికి సరియైన యూనిఫామ్, మహిళలు దుస్తులు మార్చుకునే ఏర్పాటు అంశాలపై సదుపాయాలు కల్పించాలని, వాటిపై దృష్టి సారించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో గ్లోవ్స్, షూ యూనిఫామ్ తదితర అంశాలు కార్మికులకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పథకాలైన ఎన్ఎస్కేఎఫ్డిసి సబ్సిడీ లోన్లను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ నరసింహులు, ఆర్డీవోలు తిరుపతి, కాళహస్తి మరియు సూళ్ళూరుపేట రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డి పి ఓ శ్రీమతి సుశీల దేవి, డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు, డ్వామా పిడి శ్రీనివాసప్రసాద్, జిల్లా వైద్య శాఖాధికారి బాలకృష్ణ నాయక్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.




## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు







**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామివారి పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మ్యూజిక్ డైరెక్టర్ థమన్, సింగర్స్ అద్వితీయ శృతిరంజని., చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.,ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్‌లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## పీవీకేఎన్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు పీవీకేఎన్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం ప్రారంభించారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వేమూ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.కె. చంద్రశేఖర్ నాయుడు 30 కంప్యూటర్లను విరాళంగా అందించారు. విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లను అందించిన వేము ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీవీకెఎన్ కళాశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కళాశాలకు న్యాక్ కమిటీ “ఎ” గ్రేడ్ కేటాయించడం పట్ల ప్రిన్సిపల్, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ప్రిన్సిపల్ జీవన్ జ్యోతి, తెదేపా అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, చంద్రశేఖర్ నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.